## బీఆర్ఎస్ సభ పోస్టర్ చించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్18: ఎల్కతుర్తిలో ఈనెల27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లను మండలంలోని అంకంపల్లిలో అతికించగా కొందరు పనిగట్టుకొని చించారని, వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంకంపల్లిలో చించిన పోస్టర్లతో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకుల వివేక్‌స్వామి పటేల్ మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ప్రజల్లో రోజు రోజుకూ వస్తున్న ఆదరణ, ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి, త్వరగా నిందితులను పట్టుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ రజతోత్సవ సభను అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జాలిగం నర్సింగం, ఉపాధ్యక్షుడు ఆకుల మల్లయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాంసాని నాగరాజు, నాయకులు గట్టు సంపత్, సతీశ్, కంచెన శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: వాల్ రైటింగ్ చేయిస్తున్న కార్యకర్తలు

ధర్మారం:దొంగతుర్తిలో వాల్‌రైటింగ్ చేస్తున్న ఆర్టిస్టులు

# సభ సక్సెస్ చేయాలని ప్రచారం

రామగిరి : పోస్టర్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- గ్రామాల్లో బీఆర్ఎస్ వాల్ రైటింగ్స్, పోస్టర్ల విడుదల

జూలపల్లి, ఏప్రిల్ 18 : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మండలంలో ప్రచారం చేస్తున్నారు.ఈ నెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో 'ఛలో వరంగల్' పార్టీ రజతోత్సవ వేడుకల బహిరంగ సక్సెస్ చేయడానికి కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ నాయకత్వంలో వాడ వాడలా వాల్ రైటింగ్ రాయిస్తున్నారు. పోస్టర్లు అతికించి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. 25 ఏండ్ల క్రితం ప్రత్యేక రాష్ట్రం సాకారం కోసం ఆవిర్భవించిన పార్టీ పనితీరు. అప్పటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరిస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ కార్యకర్తలు ముందుకు వెళ్తున్నారు. ఇక్కడ నాయకులు పాలవేని సతీశ్, గంగిపెల్లి శ్రీనివాస్, అంకూస్, మేర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**గ్రామాల్లో ముమ్మరంగా వాల్‌రైటింగ్స్**

ధర్మారం,ఏప్రిల్18:బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం మండలంలో ముమ్మరంగా వాల్‌రైటింగ్స్ రాయిస్తున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు 'ఛలో వరంగల్',27న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలుదాం' అనే నినాదాలతో వాల్‌రైటింగ్ రాయిస్తున్నారు.

**రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ**

రామగిరి, ఏప్రిల్ 18ః ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను రామగిరి మండల బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని సెంటినరీకాలనీలో పోస్టర్‌ను ఆవిష్కరించి, 27న జరిగే రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, నాయకులు కుమార్ యాదవ్, బుర్ర శంకర్ గౌడ్, దామెర శ్రీనివాస్, సత్తిరెడ్డి, ఆసం తిరుపతి, రొడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు దాసరి పరామర్శ

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 18: మండలంలోని సబ్బితంలో అనారోగ్యం బారిన పడి మృతి చెందిన మాజీ సర్పంచ్ గంకిడి శ్రీనివాస్ కుటుంబసభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించి తమప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. సబ్బితం మాజీ సర్పంచ్‌గా గంకిడి శ్రీనివాస్, ఆయన భార్య అనసూయ దశాబ్ద కాలంపాటు గ్రామానికి చేసిన ప్రజాసేవలను గుర్తు చేసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఏ ఆపద వచ్చినా తాము వెన్ను దన్నుగా ఉంటామని గుండె నిబ్బరంతో ఉండాలని చెప్పారు. అలాగే అదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు దూడపాక శంకరయ్యతల్లి దుర్గమ్మ మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి శంకరయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.దుర్గమ్మ మృతికి గల కారణాలు తెలుసుకుని ఓదార్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చుంచు సదయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, రవి,రహీం, సురేశ్ ,చందు, రవి, సందీప్, లడ్డు, హరిశంకర్, బాండు, సంతు, మహేందర్ ఉన్నారు.

# కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు

సుల్తానాబాద్ రూరల్,ఏప్రిల్18: రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు అన్నారు. గర్రెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నారాయణరావుపల్లి, సాంబయ్యపల్లి, గొల్లపల్లి, ఐతరాజ్‌పల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, సుల్తానాబాద్ పీఏసీఎస్ పరిధిలోని నీరుకుళ్ల, గట్టెపల్లి, కదంబాపూర్, కనుకుల పరిధిలోని తొగర్రాయిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్లు జూపల్లి సందీప్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్, కోట వీణా-రాజమల్లారెడ్డి, వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, డీపీఎం నాగేశ్వర్ రావు, ఐకేపీ ఏపీఎం గీతా, సీఈవోలు నవీ, సంతోష్, శంకరయ్య, పాలకవర్గం సభ్యులు, రైతులు,నాయకులు, సెంటర్ల నిర్వాహకులు ఉన్నారు.

ఓదెల, ఏప్రిల్18: ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూర్ లంబాడితండా, నాంసానిపల్లి, ఓదెల, జీలకుంటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, సీఈవో గోలి అంజిరెడ్డి, ఏపీఎం లతామంగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

పాలకుర్తి, ఏప్రిల్ 18: మండలంలోని కన్నాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఎల్కలపల్లి, బసంత్‌నగర్, కొత్తపల్లి, పాలకుర్తిలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్, తహశీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్ అధికారులు, సంఘం డైరెక్టర్లు ఉన్నారు.

## చందపల్లిలో చోరీ

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్18: మున్సిపల్ పరిధిలోని చందపల్లి శివారులో నిర్మితమవుతున్న అవుతున్న డబుల్ బెడ్‌రూం సమీంలో నివాసిస్తున్న సరోజన ఇంటిలో దొంగతనం జరిగిందని తెలిపింది. శుక్రవారం సరోజన మీడియాతో మాట్లాడారు. గత పది రోజులు తన బిడ్డ వద్ద ఉండి శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చే సరికి తలుపు తీసి ఉండాన్ని గుర్తించి చందపల్లిథ చెందిన శ్రీధర్‌రెడ్డికి సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలు బీరువా పగులగొట్టి బట్టలు చిందర వందరగా పడవేశారని, రాత్రి వేళల్లో మందు బాబులు డబుల్ బెడ్‌రూంల వద్దకు వచ్చి మద్యం తాగుతున్నారని, మందు బాబులు ఇక్కడి రాకుండ చూడాలని పోలీసులను వేడుకుంది.

## మేర కుల సంఘం కమిటీఎన్నిక

ధర్మారం,ఏప్రిల్18: మేర కుల సంఘం మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడిశెట్టి శ్రీనివాస్ వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఓదెల నరేశ్, కోశాధికారిగా కందుల సతీశ్,ఉపాధ్యక్షులుగా మామిడిశెట్టి చిన్న కొండయ్య,కొత్తకొండ నాగేష్, ప్రచార కార్యదర్శిగా కందుల మల్లేశం,సహాయ కార్యదర్శులుగా కొట్టూరి శ్రీనివాస్,ఓదెల సంతోష్,ముఖ్య సలహాదారులుగా ఓదెల శ్రీనివాస్,మామిడిశెట్టి పెద్ద కొండయ్య,సభ్యులుగా మామిడిశెట్టి తిరుపతి, రాపర్తి గంగాధర్,మామిడిశెట్టి రాకేశ్,రాపర్తి గంగాధర్,మామిడిశెట్టి రాకేశ్,గట్ల అజయ్,గట్ల మధుకర్ ఎన్నికయ్యారు.

## ప్రశాంతంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

రామగిరి, ఏప్రిల్ 18: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీకాలనీలో గల సంస్థ క్వార్టర్ల కేటాయింపునకు శుక్రవారం సెక్యూరిటీ కార్యాలయం ఆవరణలో కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది. 31 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 11 మంది ఉద్యోగులు హాజరై 10 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు అందజేస్తామని ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో కార్మి క నాయకులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్, పీఎం సుదర్శనం, డీవైపీఎం గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్ అధికారి మణిదీప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటీఎం దొంగల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 18: ఈజీ మనీ కి అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో అరెస్టు చేశామని పెద్దపల్లి డీసీపీ పీ కరుణాకర్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏటీఎం దొంగల వివరాలు నేర చరిత్ర వివరించారు. ఏప్రిల్ 15, కూనారం క్రాస్ రోడ్‌లో గల ఎస్‌బీఐ ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. చేశారని తెలఅందులోని డబ్బులు నగదును దొంగనం చేశారని తెలిపారు. పుట్ట శివకుమార్ అనే వ్యక్తి ఏప్రిల్ 15న, ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేయడానికి వచ్చి రూ. 5 వందలు డబ్బులు విత్ డ్రా చేయగా డబ్బులు రాలేదని కానీ తన బ్యాంక్ ఏకౌంట్ నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రెండు పోలీసు బృందాలు గాలింపు చేపట్టారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుల నేరచరిత్ర తెలిసిందన్నారు. ఆరుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి మూడు ఏటీఎంల్లో దాదాపు రూ. 46వేలు చోరీ చేశారని తెలిపారు. డబ్బులు పంచుకుంటున్న సందర్భంలో తలెత్తిన వివాదం కారణంగా అన్నదమ్ములైన సిద్దిక్, ఆరీఫ్ లు రైలు ద్వారా హైదరాబాద్ నుంచి సిరిపూర్ కాఘజ్‌నగర్ వెళ్తుండగా పెద్దపల్లి జంక్షన్‌లో దిగి ఏటీఎంల్లో దొంగతనం చేయడానికి విఫలయత్నం చేసి సీసీ కెమెరాల ద్వారా దొరికినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్, కూనారం రోడ్‌ల్లోని ఏటీఎంల్లో తరుచు దొంగతనాలు చేస్తూ తప్పించుకుంటున్నా రని వివరించారు. నిందితుల నుంచి టీ లాంటి కీ, రెండు సెల్ ఫోన్లు, నాలుగు ప్లాస్టర్స్, నాలుగు చిన్న రేకు ముక్కలు, రూ. 5 వందల నోటు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దొంగలను పట్టుకోవడంలో విధులు నిర్వహించిన కానిస్టేబుల్స్ రాజు, ప్రభాకర్, సతీశ్‌కుమార్, రమేశ్, అనిల్, రఘు, రియాజ్‌లను అభినందించి రివార్డులు అందజేశారు. ఇక్కడ ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్ ఉన్నారు.

గ్రాడ్యుయేషన్ డేలో చిన్నారులు

## గ్రాడ్యుయేషన్ డే

రామగిరి, ఏప్రిల్ 18ః మండలంలోని సెంటినరీకాలనీలో గల హిల్ పోర్ట్ హై స్కూల్ ఆవరణలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎల్‌కేజీ, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. లీడ్ ఆధ్వర్యంలో జరిగిన చాంపియన్ షిప్ కార్యక్రమంలో పాఠశాల నుంచి 550 మంది పాల్గొనగా అందులో 527 మంది రెండో రౌండ్‌కు ఎంపికయ్యారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు సౌత్ ఇండియా జోనల్ స్థాయిలో 2వ, 4వ, 5వ ర్యాంకులు ప్రజ్ఞ, శాన్వి, రిషినందనలు ఎంపికయ్యారు. విద్యార్థులకు బహుమతులు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, హెచ్‌ఎం బర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

మంథని రూరల్, ఏప్రిల్ 18: మండలంలోని నాగెపల్లి గ్రామానికి చెందిన దబ్బెట సత్తయ్య, దబ్బెట వెంకటమ్మలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించడంతో పాటు బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.

## జయప్రదం చేయాలి

గోదావరిఖని, ఏప్రిల్ 18: సింగరేణి సంస్థలో యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో జరిగే యువ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచీ కార్యదర్శి ఆరెపల్లి పోశంలు పేర్కొన్నారు. శుక్రవారం జీడీకె 1ఇంక్లైన్‌లో జరిగిన గేట్‌మీటింగ్‌లో వారు మాట్లాడారు. కేంద్రం వైఖరితో కొత్త గనులు రావడం లేదని, భవిష్యత్‌లో సింగరేణి సంస్థ మనుగడ కోసం, యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండాలంటే భవిష్యత్‌లో పోరాట ఉద్యమాలు చెపట్టాలన్నారు. ఇక్కడ పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేశ్, నేరెళ్ళ తిరుపతి, సంపత్‌రావు, తదితరులు ఉన్నారు.

## ఏఐటీయూసీ కృషితోనే క్యాంటీన్‌లో రోటీమేకర్

గోదావరిఖని, ఏప్రిల్ 18: జీడీకే-1ఇంక్లైన్ క్యాంటీన్‌లో ఏఐటీయూసీ కృషితోనే రోటీమేకర్ వినియోగంలోకి వచ్చిందని యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచీ కార్యదర్శి ఆరెపల్లి పోశం పేర్కొన్నారు. క్యాంటీన్‌ను శుక్రవారం వారు సందర్శించి మాట్లాడారు. యాజమాన్యం రూ. లక్షలు ఖర్చు చేసి రోటీమేకర్ మిషన్‌ను కొనుగోలు చేసి మూలన పడేయగా, రిపేరుతో అందుబాటులోకి తీసుకురావాలని ఏఐటీయూసీ యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో విన్నవించిందని గుర్తు చేశారు. స్పందించిన యాజమాన్యం రోటీమేకర్‌ను తిరిగి ప్రారంభించిందన్నారు. అలాగే మిగితా క్యాంటీన్‌ల్లో ఉన్న రోటీమేకర్ మిషన్‌లను రిపేరు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఇక్కడ నాయకులు మానాల శ్రీనివాస్, కలవేణి రాజేశ్, తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుల ఫోరం పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి, ఏప్రిల్ 18: ఈనెల 21న హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తలపెట్టిన ప్లీనరీ సమావేశం వాల్ పోస్టర్‌ను సెంటినరీకాలనీలోని అమరవీరుల స్తూపం వద్ద ఫోరం నాయకులు శుక్రవారం విడుదల చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, కార్యదర్శి కళాధర్ రెడ్డి, బత్తుల శకర్, తొగరి స్వామి, బానేష్, సముద్రాల తిరుపతి, ప్రకాశ్, విష్ణు, సారయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడి ఆత్మహత్య

జ్యోతినగర్, ఏప్రిల్ 18: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి శాంతినగర్‌కు చెందిన రామగుండం నగరపాలక సంస్థ కాంట్రాక్ట్ కార్మికుడు బండ మోహన్(35) గురువారం రాత్రి భార్యతో గొడవపడి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గోదావరిఖని సంతోష్ నగర్ నివాసి. శాంతినగర్‌లోని అద్దె ఇంట్లో కుటుంబ సభ్యులతో ఉంటూ మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి భార్య మహేశ్వరితో గొడవ పెట్టుకున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలను కొట్టి గదిలోకి వెళ్లి మద్యం మత్తులో చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోదరుడు రవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకోని విచారణ చెపట్టారు.

## దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి కృషి

జ్యోతినగర్, ఏప్రిల్ 18: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న దేశవ్యాప్త సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీల్లో సమ్మె విజయవంతంకు అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా కృషి చేయనున్నట్లు ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, టీయూసీఐ ట్రేడ్ యూనియన్‌ల జిల్లా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు జేఏసీగా ఏర్పడి మాట్లాడారు. వందేళ్ల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చినట్లు తెలిపారు. పలు డిమాండ్‌లతో కూడిన సమ్మె నోటీసులు అందజేస్తామన్నారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాష, కార్మిక సంఘాల నాయకులు భూమల్ల చందర్, కడారి సునీల్, ముత్యంరావు, ఈ నరేశ్, తోకల రమేశ్, విశ్వనాథ్, నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, చిలుక శంకర్, విజయ్‌మోహన్, ఆర్ లక్ష్మణ్, వైకుంఠం, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

## మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు ఇవ్వండి

కోల్‌సిటీ, ఏప్రిల్ 18: రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న రిక్షా కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలనీ, సీనియారిటీ ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కార్మికులుగా నియమించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ కోరారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. . గతంలో ర్యాగ్ పిక్కర్ కార్మికుల నుంచి 70 మంది కార్మికులను సీనియారిటీ ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకున్నారనీ, మిగతా 130 మందిని కూడా ఔట్ సోర్సింగ్ కార్మికులుగా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు కూడా వర్తింపచేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు గౌస్ తోపాటు ర్యాగ్ పిక్కర్లు ఉన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్య


మోహన్(ఫైల్)

కోల్‌సిటీ, ఏప్రిల్ 18ః రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఎలక్ట్రీషియన్ విభాగంలో పని చేస్తున్న మోహన్ అనే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొద్ది రోజులుగా కుటుంబ సమస్యలతో బాధపడుతున్న మోహన్ ఇటీవల కాలంగా మద్యంకు అలవాటు పడినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎన్టీపీసీ ప్రాంతంలోని తన ఇంటిలో పైకప్పుకు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న రామగుండం కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు, ఇతర సిబ్బంది సంఘటన స్థలంకు చేరుకొని మృత దేహం వద్ద సంతాపం ప్రకటించారు. ఆత్మహత్య చేసుకునేంత బలమైన కారణాలు కూడా ఏమీ లేవని పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా, మృతుడు మోహన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# రహదారిని మూసివేయడం సరికాదు

గ్రామస్తులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత కౌశిక హరి

పాలకుర్తి, ఏప్రిల్ 18: గుట్టకు మేతకు వెళ్లే ఈసాల తక్కలపల్లి గ్రామ రైతుల పశువులకు అడ్డుగా రహదారిని మూసివేయడం సరికాదని వెంటనే పశువులకు రహదారి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌశికహరి అల్ట్రాటెక్ కంపెనీ యాజమాన్యం డి మాండ్ చేశారు. రోడ్డు కోసం గ్రామస్తులు ప డుతున్న ఆందోళనతో శుక్రవారం గ్రామస్తులతో కలిసి మూసివేసిన రోడ్డును పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. గత వంద సంవత్సరాలుగా ఉన్న రోడ్డును అల్ట్రాటెక్ కంపెనీ వచ్చాక ఎలా మూసివేస్తారని ప్రశ్నించారు. గ్రామంలోని మేకలు, బర్లు, ఆవులకు మేత లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మూసివేసిన రోడ్డును తొలగించాలన్నారు. లేదా గ్రామస్తులు, పశువుల రాకపోకలకు బ్రిడ్జి నిర్మించాలని ఆయని అల్ట్రాటెక్ కంపెనీని డిమాండ్ చేశారు. ఇక్కడ మాద శ్రీనివాస్, బండి శ్రీనివాస్‌గౌడ్, ముల్క లకొమురయ్య, అప్పాసు రాజయ్య, సంకరి రాయగట్టు, కడారి గట్టయ్య, బత్తిని సతీశ్, బైరామకిట్లు, నెరబట్ల సతీశ్, గన్నవరపు సాయికుమార్, మస్కం సంతోశ్, పారుపల్లి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలతో ఉద్యోగులు

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 18 :ఆర్జీ-2 ఏరియా కారుణ్య నియామకాల్లో భాగంగా పది మంది వారసులకు జీఎం బండి వెంకటయ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం జీఎం చాంబర్‌లో నియామక పత్రాలను అందజేసి ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో, భూగర్భ గనుల్లో అన్ని రకాల వృత్తులు నేర్చుకుని సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం కార్యదర్శి జీగురు రవీందర్, ఎస్‌వోటూ జీఎం రాముడు, వీకేపీ ఏజెంట్ నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్. సంతోష్ కుమార్, డీజీఎం(ప) అనిల్ కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డీవైపీఎం వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్18: చీకురాయి రోడ్ గ్యాస్ గోదాం బస్టాండ్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపులో అగ్నిమాపక కార్యాలయ లీడింగ్ ఫైర్ మెన్ మహేందర్ అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివాణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఈ సందర్భ గా మహేందర్ మాట్లాడారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 101కు సమాచారం అందించాలని కోరారు. డీఓపీ కిషోర్, ఫైర్‌మెన్లు ప్రవీణ్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

సుల్తానాబాద్, ఏప్రిల్ 18 :మున్సిపల్ పరిధిలోని పూసాలలో గల అతి పురాతమైన లక్ష్మీనారాయణస్వామి దేవాలయ నూతన కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. పాలక మండలి చైర్మన్‌గా పురం హరికిషన్, డైరెక్టర్‌లుగా చొప్పరి సుమన్, గడ్డం శంకర్‌గౌడ్, బొజ్జ రమేష్, కలువల స్వరూప, పురోహితులు ప్రద్యుమ్న చారిలతో దేవాదాయ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.

## సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలి

రామగిరి, ఏప్రిల్ 18: అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని సంక్షేమాధికారితో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో సంక్షేమ కార్యక్రమాలపై శుక్రవారం ఏపీఏ జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. ముందుగా గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతులు, క్రమశిక్షణాచర్యలు లాంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు అందించారు. ఉద్యోగుల సర్వీసు విషయాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఎస్‌వో టూ జీఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వీ ఫాటింగ్, పర్సనల్ విభాగాధిపతి బీ సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వీ సునీల్ ప్రసాద్, ఎండీ మతీన్ హుస్సేన్, పీ రాజేశం, రవిచంద్ర, సురేశ్, కార్యాలయ సిబ్బంది రాజు, అన్వేష్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు


పెద్దపల్లి కమాన్ : యేసు గీతాలు ఆలపిస్తున్న క్రిస్టియన్లు

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 18 : జిల్లా కేంద్రంలోని పలు చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రై డే వేడకలు నిర్వహించారు. సీఎస్ఐ (సెయింట్ పాల్స్) చర్చిలో పాస్టరేట్ చైర్మన్ రెవ. యు. సుధాకర్ క్రీస్తు బోధనలపై క్రిస్టియన్లకు అవగాహన కల్పించారు. అనంతరం క్రీస్తు గీతాలను ఆలపించారు. ఇక్కడ సదానందం, క్రిస్టియన్లు ఉన్నారు.

మంథని, ఏప్రిల్ 18: గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీపాద కాలనీలోని సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాస్టర్ దూడ మహేష్ మాట్లాడారు. సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించారు. అనంతరం శ్రీపాద కాలనీ చర్చి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సిలువ ధ్యాన సువార్త ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల సామ్యూల్, గద్దల రాజేష్, కాంపెల్లి దాస్, సంఘ పెద్దలు అంకరి కుమార్, జోసేఫ్, మంథని ప్రసాద్, అందె రమేష్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం, స్త్రీల కమిటీ నాయకులు హేమలత, పద్మజ, ప్రేమాలతలు పాల్గొన్నారు.